
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,2 ఏప్రిల్ 2024




# కోనసీమలో బాబు పర్యటన ఖరారు




**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేసారు. ఇప్పటికే ఆయన పలు జిల్లాలు చుట్టేసారు. ఈ నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈనెల మూడో తేదీన చంద్రబాబు పర్యటించనున్నారు. మూడో తేదీ సాయంత్రం తొలుత కొత్తపేట, అనంతరం రామచంద్రపురం నియోజవర్గంలలో చంద్రబాబు పర్యటన ఖరారు అయిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు స్థానాల నుంచి తెలుగుదేశం పోటీ చేస్తోంది.


టిడిపి మిత్రపక్షాలుగా కొనసాగుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. అదేవిధంగా బీజేపీ చీఫ్ పురుందేశ్వరి కూడా తూర్పుగోదావరి జిల్లా పర్యటన ప్రారంభించారు. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడినా ఆయా పార్టీల చీఫ్ లు ఎవరికి వారే ప్రచారాలు విడివిడిగా చేస్తున్నారు. ఇది అయిన తర్వాత ముగ్గురు కలిసి ప్రచారం చేసేందుకు కూడా రంగం సిద్ధం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత చంద్రబాబు తొలిసారిగా ఎన్నికల ప్రచారం కోసం ఉమ్మడి తూర్పుగోదావరిలో కోనసీమను ఎంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడో తేదీ బాబు పర్యటన కోసం ఆయా నియోజకవర్గ పార్టీ వర్గాలు ఏర్పాట్లు పూర్తిచేసాయి.

# రెండు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

## - ఎమ్మెల్యే అభ్యర్థుల ఊసే లేదు






**కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పిసీసీ అధ్యక్షురాలుగా షర్మిల బాధ్యతలు చేపట్టాక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించారు. ఆ పర్యటనలకు మంచి స్పందన వచ్చింది.వామపక్షాలతో కలుపుకొని 175 అసెంబ్లీ, 25పార్లమెంటుస్థానాలకు పోటీ చేస్తామని ఆమె ప్రకటించారు.కానీ ఎక్కడా అభ్యర్థుల జాబితా కనపడలేదు. ఇలాంటి నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి రెండు పార్లమెంటు స్థానాలకు సోమవారం అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో కాకినాడకు మాజీ కేంద్ర మంత్రి, పలుదఫాలు కాకినాడ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచిన మల్లిపూడి మంగపతి పళ్ళంరాజు పేరు ప్రకటించారు. దీంతో ఆయన కాకినాడ పార్లమెంటుకు కాంగ్రెస్ తరఫున పాత కాపే. ఇక అమలాపురం పార్లమెంటు స్థానానికి పిసిసి మాజీ అధ్యక్షుడు, ఏఐసిసి ఆహ్వానితునిగా ఉన్న గిడుగు రుద్రరాజు పేరు ప్రకటించారు. ఆయన అమలాపురం నియోజవర్గానికి చెందినవారు. అమలాపురం పార్లమెంటు స్థానం ఎస్‌సి రిజర్వుడు కావడంతో ఆయనను రాజమండ్రి నుంచి పోటీ చేయిస్తున్నారు. ఆయన బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందినవారు. తాతల నుంచి అదే పార్టీలో వారి కుటుంబం కొనసాగుతోంది. రాజమండ్రి పార్లమెంటు స్థానంలో బ్రాహ్మణ సామాజిక ఓటర్లు తక్కువగా ఉన్నారు. అయినప్పటికీ గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున అదే సామాజికవర్గానికి చెందిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఇదే నేపథ్యంలో రుద్రరాజును అక్కడ నుంచి పోటీ చేయిస్తున్నట్లు సమాచారం. ఇక అమలాపురం నుంచి ఎవరు పోటీ చేస్తారు అన్నది ఇప్పటివరకు ప్రకటించలేదు. మాజీ ఎంపీ హర్ష కుమార్ తాను అమలాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించినప్పటికీ ఏ పార్టీ అన్నది ఆయన కూడా వెల్లడించలేదు.

ఈ నేపథ్యంలో హర్షకుమార్‌ను కాంగ్రెస్ తరపున అమలాపురం నుంచి పోటీ చేయించేందుకు చర్చిస్తారా..? ఆయన అంగీకరిస్తారా..? అన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఇంతవరకు టికెట్ల ప్రస్తావన లేకపోవడం విశేషం. మొత్తం మీద షర్మిల కాకినాడ, రాజమండ్రి పార్లమెంటు స్థానాలకు కాంగ్రెస్ తరపున అభ్యర్థులను ప్రకటించారు

# చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు

## -జనపరెడ్డి సుబ్బారావును పార్టీ కండువాతో స్వాగతించిన చంద్రబాబు, జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గత కొంతకాలంగా శబ్దతగా ఉన్న ఆయన సోమవారం జాతీయ టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో గుంటూరు జిల్లా బాపట్లలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు చంద్రబాబు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాతో టిడిపిలోకి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడలు నచ్చక గత కొంతకాలం క్రితమే ఆ పార్టీకి రాజీనామా చేశానని విజనరీ నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ సారధి జ్యోతుల నెహ్రూ ను జగ్గంపేట ఎమ్మెల్యేగా ను గెలిపించుకునేందుకు నా శక్తివంచన లేకుండా పనిచేసే రేపు రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడానికి ప్రజలందరినీ చైతన్య పరుస్తానని అన్నారు. ఆయన వెంట కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వి వి బి ప్రసాదరావు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పై కార్యచరణ సిద్ధం చెయ్యడం జరిగింది

## -నియోజక వర్గాల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది -కలెక్టర్ మాధవీలత




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నికల విధుల్లో బాధ్యతలు చేపట్టే పోలింగ్ అధికారులకి, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ , హోం ఓటింగు సంబంధించిన నిర్దుష్టమైన కార్యచరణ రూపొందించడం, శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలియ చేశారు. సోమవారం వెలగపూడి నుంచీ పోస్టల్ బ్యాలెట్ అండ్ హోం ఓటింగ్ కు సంబంధించి అధికారుల బాధ్యతలు, నిర్వహించాల్సిన విధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా దిశా నిర్దేశనం చేశారు. ఆయా జిల్లా ఎన్నికల అధికారుల సూచనలూ తెలియ చెయ్యడం జరిగింది. వైఎస్సార్ జిల్లా ఎన్నికల అధికారి వి. విజయ రామ రాజు రూపొందించిన ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లోని పలు అంశాలను ఈ వీడియో కాన్ఫరెన్స్లో చర్చించారు. పోస్టల్ బ్యాలెట్ అండ్ హోం ఓటింగ్ కు సంబంధించి ఏప్రిల్ మరియు మే మాసాల్లో తేదీల వారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు తదితర అంశాల గురించి సమగ్ర సమాచారం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత వివరాలు తెలియచేస్తూ, జిల్లా వ్యాప్తంగా రిజర్వ్ ఎన్నికల సిబ్బంది తో కలిసి 11,334 మంది ఆబ్సెంటి ఓటర్లు , 85 ప్లస్ ఓటర్లు 11514 , పి డబ్ల్యు డి ఓటర్లు 19,690 మంది ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ నియోజక వర్గాలు పరిధిలో హోం ఓటింగ్ కి సంబందించి సహేతుకమైన వివరాలు సేకరించి ఫారం 12 డి ద్వారా ధృవీకరణ పత్రాలను సేకరించడం జరుగుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాజమండ్రీ రూరల్ ఆర్వో జె సి - ఎన్. తేజ్ భరత్, కొవ్వూరు ఆర్వో , సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్,రాజానగరం ఆర్వో/ ఆర్డీఓ ఏ. చైత్ర వర్షిణి, గోపాలపురం ఆర్వో - కె ఎల్ శివజ్యోతి, నిడదవోలు ఆర్వో - ఆర్ వి రమణా నాయక్, ఎమ్. మాధురీ , కే ఆర్ ఆర్ సి - ఎస్.డి.సి. ఆర్. కృష్ణా నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భాను ప్రకాష్, పి.సువర్ణలు పాల్గొన్నారు.

# అల్లా ఆశీసులు అందరిపై ఉండాలి

## - ఇఫ్తార్ కార్యక్రమంలో కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆ అల్లా ఆశీస్సులు కాకినాడ నగర ప్రజల అందరిపై ఉండాలని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక రామకృష్ణారావుపేట కొత్తూరు మదీనా మసీదు నందు రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో కొండబాబు పాల్గొన్నారు. మసీద్ కమిటీ అధ్యక్షులు కుతుబుద్దీన్‌మరియు కమిటీ సభ్యులు కొండబాబుకు పుష్పగుచ్చం అందించి సాలువాతో ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో, అత్యంత కఠోరమైన ఉపవాసాన్ని కొనసాగిస్తూ భగవంతుని సేవలో ఉండటం అల్లా గొప్ప శక్తి వల్లే సాధ్యమవుతోందని, రంజాన్ మాసంలో చూపే త్యాగం, సహనం, దానం, ప్రేమ లోక కల్యాణానికి ఎంతగానో ఉపయోగపడతాయని, నెల రోజులపాటు నమాజు, కఠోర ఉపవాసం వల్ల మరింత శక్తి, నిగ్రహం ఏర్పడుతుందని, మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే పవిత్ర కార్యక్రమం అందరికీ ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు మరియు మైనార్టీ సోదరులు సయ్యద్, బాక్సర్, కాజా, డాక్టర్ బాబు, సిరాజుద్దీన్, ఎస్.కె. బాబులు, ఎం.ఎ. తాజుద్దీన్, ఎస్.కె. రహీం, ఎం.డి. ఖాన్, ఎం.ఎ. సయ్యద్, ఎం.డి. అన్సర్, ఆశ్రిప్ అలీ, కరిముల్లా, కస్మూర్, అన్వర్, అర్బన్ భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై దృష్టి సారించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారం కొరకు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జే నివాస్ను జిల్లా యువజన సంఘాల కార్యదర్శి గేదెల శ్రీనివాస్ వినతి పత్రం ద్వారా కోరారు. కాకినాడ జిల్లాకు కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నివాస్కు సోమవారం పుష్పగుచ్ఛాలిచ్చి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు వైద్య సేవలు, వివిధ రకాల సౌకర్యాలు చాలా వరకు అందటం లేదన్నారు. ఈ సందర్భంగా నివాస్‌కు గేదెల అభినందనలు తెలిపారు.


# ఎన్నికల వేళ ఇదేం ఖర్మ

## - ఈఓలకు షోకాజ్ నోటీసులు
## - బడ్జెట్ ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశం
## - బడ్జెట్ మంజూరుకు మామూళ్లు



**కాకినాడ, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఓపక్క ఎన్నికల కోడ్ అమలవుతోంది. మరోపక్క దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఈవోలకు ఆ శాఖ అధికారులు షోకాజు నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో ఈవోలు తలలు పట్టుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఆ ఆర్థిక సంవత్సరంకి సంబంధించి దేవాదాయ శాఖకు చెందిన ఆలయాలు, సంస్థలలో చేసే ఆదాయ వ్యయాలకు బడ్జెట్ ఆమోదం పొందాలి. ఇది రివాజు. అయితే బడ్జెట్ ఆమోదం పొందాలిఅంటే అధికారులకు ప్రతిపాదనలు పంపాలి. ఆ ప్రతిపాదనలను ఓకే చేయాలంటే మామూళ్ళు ఇవ్వాలి. ఇది కొన్ని దశాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయం. రివాజు. ఈసారి ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు ఆలస్యంగా పంపుతున్నారు. వెంటనే బడ్జెట్ ప్రతిపాదనలు ఇవ్వాలి. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామంటూఆశాఖఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు.దీనిపైఈవోలు పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఇటీవల దేవాదాయశాఖలో పనిచేస్తున్న ఓనూతన ఈవోఇక్కడ జరుగుతున్న అక్రమాలపై కమిషనర్‌కు నేరుగా లేఖ అందజేశారు. అది సంచలనంగా మారింది. ఇలాంటి నేపథ్యంలో బడ్జెట్ వ్యవహారాలు చూస్తున్న ఓ మాజీ ఇన్స్పెక్టర్ ఆ ఈవో నుంచి కూడా మీరే డబ్బులు వసూలు చేసివ్వండి, అతని వద్ద నుంచి నేను తీసుకోను. మీరే వసూలు చేసి ఇవ్వండి. లేని పక్షంలో మీ బడ్జెట్ కూడా ఆమోదం పొందదు అంటూ ఇతర ఈఓ లకు సమాచారం పంపారు. ఇదిప్పుడు ఆ శాఖలో సంచలనంగా మారింది. కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తారన్న భయం ఉంది. కానీ అతని వద్ద కూడా డబ్బులు తీసుకోవాలి. అది వేరే ఈఓ లు వసూలు చేసి ఇవ్వాలి అంటూ ఆ మాజీ ఇన్స్పెక్టర్ పెట్టిన డిమాండ్‌పై ఈవోలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరిమీద కోపం ఎవరు మీద చూపిస్తారు. ఫిర్యాదు చేయడం ఆ ఈవోకే కాదు మాకు కూడా వచ్చు అంటూ నేరుగా బడ్జెట్ కోసం డబ్బులు వసూలు చేస్తున్న సదరు ఉద్యోగిపై ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇదిప్పుడు దేవాదాయ శాఖలో సంచలనంగా మారింది. ఇస్తే బడ్జెట్ ఆమోదించి ఇవ్వండి. లేనిపక్షంలోఖర్చులుచేయడం మానేస్తాం. ఇప్పటికే దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉగాది వేడుకలు నిర్వహించాలని సర్క్యులర్ వచ్చింది.పంచాంగాలుపంపిణీచేయాలి. సీనియర్ అర్చకులకు సత్కారాలు చేయాలి. ఉగాది పచ్చడి పంపిణీ చేయాలి. ప్రసాద వితరణ చేపట్టాలి. ఉగాదికి ముందే అర్చకులకు జీతాలు, పడితరం, నందా దీపం చెల్లించాలి. ఉద్యోగులకు వేతనాలు, కరెంట్ బిల్లులు చెల్లించాలి. ఇన్ని ఖర్చులున్నాయి. బడ్జెట్ ఆమోదం ఇస్తే చేస్తాం. లేదంటే ఇదే విషయాన్ని భక్తులకు చెబుతాం. మాకు పోయేదేమీ లేదు. మా జీతాలు ట్రెజరీ నుంచి వస్తాయి. ఆలయాలలో నిత్య దీప దూప నైవేద్యాలు ఆగిపోతాయి. మీరే తేల్చుకోండిఅంటూఎదురుదాడికి సిద్ధమవుతున్నారు. ఒక ఉద్యోగి బడ్జెట్ ఆమోదం కోసం మామూళ్ళు ఇవ్వాలని పక్కవారి నుంచి కూడా మిగిలిన ఈవోలు వసూలు చేయాలని పంపిన సమాచారం ఈశాఖలోసంచలనంగా మారింది. నేరుగా దేవాదాయశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేసేందుకు ఈవోల సంఘం సమాయాత్తం అవుతోంది. దేవాదాయ శాఖ కాకినాడ కార్యాలయంలో పనిచేస్తున్న సదరు ఉద్యోగి పెడుతున్న ఈ డిమాండ్లు, షరతులతో ఉన్నతాధికారుల పరువు ప్రతిష్టలు పోతున్నాయి. దీనిపై జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్, డిప్యూటీకమిషనర్‌చర్యలుతీసుకోవాలనిపలువురుఈఓలు కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యుత్ కార్మికులకు అండగా నిలబడతా -కందుల దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ విద్యుత్ కార్మికులకు అండగా నిలబడతానని వారికి శ్రమకు తగ్గ ప్రతిఫలం కలిగేలా ఏ ఏ అవకాశాలు ఉన్నాయో వాటిని వారికి అందుబాటులోకి తీసుకు వస్తానని నిడదవోలు నియోజకవర్గం బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ అన్నారు ఏప్రిల్ ఒకటో తేదీ సోమవారం నిడదవోలు నియోజకవర్గం, పెరవలి మండలం,పెరవలి గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ తో పెరవల్లి మండల ప్రైవేట్ విద్యుత్ కార్మికులు సమావేశం ఏర్పాటుచేసి వారి యొక్క సమస్యలు వివరించి అనంతరం వారి యొక్క సమస్యలపైవినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు అతికాల శ్రీను మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పిప్పర రవికుమార్ ఇరు పార్టీలకు చెందిన నాయకులు సలాది కృష్ణమూర్తి సలాది శ్రీహరి మాణిక్ రెడ్డి మురళీకృష్ణ బొడ్డు రామాంజనేయులు నందిప శ్రీనివాస చక్రవర్తి పంపన మాఓళ్ళు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేలిన ఆయిల్ ట్యాంకర్

## - ఇద్దరు దుర్మరణం










**గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ :** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ శివారులో సోమవారం ఆయిల్ ట్యాంకర్ పేలడంతో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గాడ గ్రామ శివారులోని కత్తిపూడి నుండి ఏవి నగరం వెళ్లే రోడ్డు మార్గంలోని వెల్డింగ్ షాప్ వద్ద ఆయిల్ ట్యాంకర్ కు వెల్డింగ్ మరమ్మతు పనులు జరుగుతుండగా అకస్మాత్తుగా ట్యాంకర్ పేలిపోయింది. ఈ దుర్ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ బోరా సోమరాజు, వెల్డర్ కంచర్ల ప్రభాకర్‌రావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

వీరు ఇరువురిది కత్తిపూడి గ్రామమేనని స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ తదితరులు పరిశీలించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం
2 ఏప్రిల్ 2024


## కందుల దుర్గేష్‌కు వినతిపత్రం అందించిన భవన నిర్మాణ కార్మికులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల భవన నిర్మాణ కార్మికులు ఏప్రిల్ ఒకటో తేదీ సోమవారం నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్ తో సమావేశం సమావేశం అయ్యారు ఈ కార్యక్రమంలో పెరవలి మరియు ఉండ్రాజవరం మండల భవన నిర్మాణ కార్మికులు పాల్గొని తమ సమస్యలను దుర్గేష్ కుచెప్పుకున్నారు ఈ సమావేశం లో భవన నిర్మాణ కార్మికుల యొక్క సమస్యలు గురించి వివరించి వారి సమస్యలపై వినతిపత్రాలు అందజెసి వారి యొక్కసమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన నాయకులు భవన నిర్మాణ సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## నవోదయకి ఎంపికైన కాండ్రకోట గాయత్రి స్కూల్ విద్యార్థి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో గల గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన పాబోలు రుత్విక్ 2023-24 విద్యా సంవత్సరంలో నవోదయ విద్యాలయంలో నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఎంపికైనట్లు గాయత్రి స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కొత్త నాగ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లితండ్రులు, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగ శంకర్‌ను ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నాగశంకర్ తెలుపుతూ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి గత ఆరు సంవత్సరాలుగా విద్యార్థులు నవోదయకు ఎంపికవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి రుత్విక్‌ను, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగ శంకర్ అభినందిస్తూ విద్యలో మరింత ఉన్నత స్థానాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్‌ను పటిష్టంగా అమలు పరచడంలో ఖచ్చితత్వం ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు పరచడంపై ఎన్ఫోర్స్ మెంట్ శాఖల అధికారులు, సిబ్బంది విధుల్లో జవాబుదారీ తనం , ఖచ్చితత్వం కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థ పనితీరుపై సిజర్ నోడల్ ఏజెన్సీ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో నేరుగా అడ్డగించబడిన/సీజ్ చేయబడిన వస్తువుల (నగదు/మద్యం/మాదక ద్రవ్యాలు/ విలువైన మెటల్/ఉచితాలు/ఇతర వస్తువులు) డేటాను డిజిటలైజ్ ఎప్పటి కప్పుడు చెయ్యాలన్నారు. గత ఏడాది ఇదే సందర్భంలో జరిగిన లావా దేవిలు, ప్రస్తుతం జరుపుతున్న లావాదేవీలు ఆధారంగా చేసుకుని డేటా ను విశ్లేషణ చేయాల్సి ఉంటుందని మాధవీలత పేర్కొన్నారు. అటువంటి అధిక మొత్తంలో జరిగిన వారిపై నిఘా పెట్టడం లో ఎన్ఫోర్స్ మెంట్ శాఖల అధికారులు, సిబ్బంది నిబద్దత కలిగి ఉండాలనీ స్పష్టం చేశారు. రైల్వే లు, రోడ్డు రవాణా ద్వారా తరలింపును చెయ్యడం జరుగుతోందని, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన మార్గంలో ఉందన్నారు. పై ప్రాంతాల నుండి వచ్చే అటువంటి సరుకులు, వస్తువులు, నగదు, మద్యం వంటివి మన జిల్లా మీదుగా తరలించే అవకాశాలు ఉన్న దృష్ట్యా జిల్లాలోని ఎన్ఫోర్స్ మెంట్ శాఖల పై మరింత ఎక్కువగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో ?.28,89,810 నగదు సీజ్ చేసి, తగిన ఆధారాల మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. సరుకుల సీజింగ్ చేసే క్రమంలో వాటినీ స్వాధీన పరిచే క్రమంలో అనుబంధ శాఖల అధికారులతో దర్యాప్తు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. నిజ నిర్ధారణ చేసిన తర్వాత మాత్రమే సీజింగ్ చేసిన వస్తువులు గానీ, నగదు గానీ విడుదల చెయ్యడం జరగాలన్నారు. ఇటువంటి ఘటనలు సందర్భంలో విధుల్లో బాధ్యతారాహిత్యంగా వహిస్తే ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి వ్యవహరించాల్సి ఉంటుందనీ హెచ్చరించారు. జిల్లాలో లావాదేవీలు, సరుకుల రవాణా, నగదు బదలీ లపై మరింత నిఘా పెట్టడం, చెక్ పోస్టులు యందు కట్టుదిట్టమైన తనిఖీ వ్యవస్థ ను పటిష్టం చేయాలన్నారు. ఎన్నికల ఇన్ కమ్ టాక్స్ శాఖల అధికారులు నగదు సీజింగ్, విడుదల చెయ్యడం లో మార్గదర్శకాలు విషయంలో ఏదైనా వివరణ తీసుకోవాల్సి ఉంటే సంభందిత వివరాలు పై సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించాలని పేర్కొన్నారు. రాష్ట్ర జీ ఎస్ టి అధ్వర్యంలో జిల్లాకు వస్తున్న వివిధ కంటెన్మెంట్ లు వాస్తవ పరిస్థితి కి అనుగుణంగా ఉన్నాయో లేదో రికార్డులను పరిశీలించి, నివేదిక అందజేయాలని ఆదేశించారు.

రూ.50 వేలు మించి నగదు వెంట తీసుకుని వెళ్ళే సందర్భంలో తగిన ఆధారాలు తప్పనిసరి అని, రాజమహేంద్రవరం అర్బన్ లో ఇద్దరూ నుంచీ సీజ్ చేసిన రూ.2 లక్షలు అనపర్తి కి చెందిన ఒక వ్యక్తి నుంచి రు.1,27,860 /- , నిడదవోలు కి చెందిన మరో వ్యక్తి నుంచి రూ. లక్షా యాభై వేలు సీజ్ చెయ్యడం జరుగిందని వారీ నుంచీ తగిన ఆధారాలు స్వీకరించిన అనంతరము, సీజ్ చేసిన మొత్తం విడుదల చెయ్యడం కోసం చర్యలు తీసుకోవడం జరిగింది అని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ కి చెందిన మరో వ్యక్తి నుంచి సీజ్ చేసిన రు.90 వేలు కి సంభందించి ఆధారాలు కోరడం జరిగిందన్నారు. సీజ్ చేసిన వాటికి చెందిన ఆయా శాఖల మార్గదర్శకాల మేరకు విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. రైల్వే, ఇతర రవాణా మార్గాలలో వస్తున్న వాటికి చెందిన నివేదికలు విషయంలో ఒకే నిర్దుష్ట ప్రొఫార్మా సిద్దం చేసి ఆమేరకు నివేదిక అందజేయాలని నోడల్ అధికారి , జిల్లా ఆడిట్ అధికారి కే వి వేంకటేశ్వర రావు తెలియ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా సీజర్ నోడల్ అధికారి , జిల్లా ఆడిట్ అధికారి కే వి వేంకటేశ్వర రావు , సేబ్ అధికారులు పి. సోమ శేఖర్, కే. జయ మౌనిక, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్, ఐటి అధికారులు శీలం వీరబాబు, బి వి సుబ్బా రెడ్డి, రాష్ట్ర జీఎస్టీ,రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లుకు చర్యలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మంగళవారం నుంచి 6 మండలాల్లో 87 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తెలిపారు. సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పౌర సరఫరాల, అనుబంధ శాఖల అధికారులతో రబీ సీజన్ ధాన్యం సేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి తేజ్ భరత్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ లో 3 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యాలను నిర్దేశించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 229 ఆర్బికేల పరిధిలో మంగళ వారం నుంచి సేకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు కార్యచరణ సిద్దం చేశామని తెలిపారు. అందులో భాగంగా 3 దశల్లో ఆయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సేకరణ లక్ష్యాలను సాధించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలి దశలో చాగల్లు, దేవరపల్లి, కొవ్వూరు, తాళ్లపూడి, నిడదవోలు , రంగంపేట మండలాల లో ఉన్న 87 కోనుగోలు కేంద్రాలను మంగళ వారం నుంచి సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రెండో విడత లో బిక్కవోలు , కడియం , రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం, ఉండ్రాజవరం పరిధిలో ఏప్రిల్ 5 నుంచి 55 కోనుగోలు కేంద్రాల ద్వారా , మూడో విడత లో అనపర్తి , గోకవరం , కోరుకొండ , సీతానగరం , నల్ల జర్ల , గోపాలపురం , పెరవలి పరిధిలోనీ 87 కేంద్రాలు ద్వారా ఏప్రిల్ 9నుంచి కొనుగోళ్లు చేపట్టడం జరగాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల డీ ఎమ్ – టి. రాధిక జిల్లా పౌర సరఫరాల అధికారి పి. విజయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, విడియో కాన్ఫరెన్స్ లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ నిర్వహణకు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు



కాకినాడ, మేజర్ న్యూస్ : పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు-2024 కు సంబంధించి ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు.

రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ..విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్కలెక్టర్ కార్యాలయం నుంచి హాజరయ్యారు. పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్, పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న పీవోలు, ఏపీవోలు ఇతర ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు, ఫెసిలిటీ సెంటర్స్,జిల్లాలోఎన్నికలసక్రమ నిర్వహణ కు అవసరమైన సన్నద్ధత ఇతర ఎన్నికల అంశాలపై సీఈవో ముఖేష్ కుమార్ మీనా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటన విడుదలైన నేపథ్యంలో జిల్లాలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది, వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, డీపీవో కె.భారతి సౌజన్య, సైనిక వెల్ఫేర్ అధికారి ఎం.కృష్ణారావు, డీఎల్డీవో పి.నారాయణమూర్తి, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కందుల దుర్గేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

-బూరుగుపల్లి శేషారావు



పెరవలి, మేజర్‌న్యూస్ : తీపర్రు గ్రామంలో ఏప్రిల్ ఒకటో తేదీ సోమవారం జరిగిన టీడీపీ-జనసేన-బిజెపికార్యకర్తల సమావేశంలో నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన , బిజెపి వుమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావులు కార్యకర్తలను,ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మాజీ శాసన సభ్యులు శేషారావు మాట్లడుతూ టీడీపీ , జనసేన నాయకులు కార్యకర్తలు నన్నే అభ్యర్థిగా భావించి మన వుమ్మడి పార్టీల అభ్యర్థి కందుల దుర్గేష్ గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.సౌమ్యుడు, మంచి మనిషి అయిన దుర్గేష్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలని పిలుపిచ్చారు. జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ మాట్లడుతూ మాజీ ఎమ్మెల్యే శేషారావు మద్దతు తో నియోజకవర్గాన్ని పెరవలి మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు.జనసేన టీడీపీ కార్యకర్తలు ఈ సమయాన్ని ఉపయోగించి ప్రజల్లోకి పార్టీ గుర్తు గాజుగ్లాస్ ను తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెరవలి మండల టీడీపీ అధ్యక్షులు అధికాల శ్రీను, పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి, టీడీపి మండల నాయకులు వాకలపుడి వీర్రాజు,నల్లాకుల శ్రీను, కంటిపూడి సూర్యనారాయణ, జనసేన మండల నాయకులు నందిప శ్రీనివాస చక్రవర్తి , తులా చినబాబు , ఉలుసు సౌజన్య, పెనుగుర్తి నాగరాజు, గ్రామ అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రసాద్ తధితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాలో అవినీతి

### నగర పంచాయతీ సమావేశంలో సభ్యుల ఆగ్రహం



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం నందు సోమవారం చైర్ పర్సన్ గండేటి మంగతాయారు అధ్యక్షతన గొల్లప్రోలు నగర పంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 12వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ గుల్ల సుబ్బయ్య గొల్లప్రోలు జగనన్న కాలనీ మంచినీటి సరఫరాలో అవినీతి జరుగుతుందని దీనికి సమాధానం చెప్పాలని నగర పంచాయతీ ఏఈ ప్రభాకరరావును నిలదీశారు. అనంతరం వైయస్సార్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు కాప్స్ మెంబర్ మొగలి జై బాబు, పదో వార్డు కౌన్సిలర్ మొగలి దొరబాబు, గంట అప్పలస్వామి, పట్టణ శివారు జగన్ కాలనీలోకి రోజుకి ఎన్ని ట్రిప్పులు మంచినీళ్లు పంపిణీ చేస్తున్నారని నగర పంచాయతీ సమావేశంలో సభ్యుల అధికారులను నిలదీశారు. దీనిపై ఎటు చెప్పలేని ఏఈ ప్రభాకర్ రావు అడ్డగోలు సమాధానంతో సమావేశంలో సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కౌన్సిలర్ గంట అప్పలస్వామి, టిడిపి కౌన్సిలర్ గుల్ల సుబ్బయ్య మంచినీటి పంపిణీలో రోజుకు 30,000 అవినీతి జరుగుతుందని, రోజుకి 30 ట్రిప్పులు మంచినీళ్లను గొల్లప్రోలు నగరంతోపాటు ప్రత్తిపాడు, భోగాపురం ప్రాంతాలకు మంచినీటి ట్యాంకర్లను తరలించి అమ్ముకుంటున్నారు అని ఆరోపించారు. దీనిపై నగర పంచాయతీ ఏఈ ప్రభాకర్‌రావు సాక్ష్యాధారాలు కావాలని కౌన్సిల్ సమావేశంలో సభ్యులపై తిరుగుబాటు బావుటా ఎగరేసారు. దీనిపై కౌన్సిల్ సభ్యులు జగనన్న కాలనీకి మంచినీటి సరఫరా చేసే ట్యాంకర్ పొరుగు గ్రామం ప్రత్తిపాడు ఇంటి నిర్మాణం వద్ద మంచినీళ్లు విక్రయిస్తుండగా తీసిన ఫోటోలు ఏఈ ప్రభాకర్‌రావుకు చూపిస్తూ ఏఈ ప్రభాకర్‌రావు పైన చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే గొల్లప్రోలు పట్టణంలో వీధిలైట్లు కొనుగోలుపై ఆరా తీశారు. 2 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన 100 లైట్లు ఎక్కడెఎక్కడ వినియోగించారని ఆధారాలు చూపించాలని సభ్యులు కోరారు. దీనిపై నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ అఖిల్ రాణి పట్నంలో సూరంపేట మార్కండేయపురం ఎస్సీ పేట, పాపయ్య సావిడి వీధి, దేవి నగరం, ఈ బీసీ కాలనీ కీలక ప్రాంతాలలో రాత్రులు ఎక్కడ మచ్చుకైనా లైట్ వెలుగుతూ లేదన్నారు. ఇవన్నీ నమ్మశక్యంగా లేవని వైస్ చైర్‌పర్సన్ ఆరోపించారు. దీనిపై చైర్మన్ భర్త 17వ వార్డు కౌన్సిలర్ గండేటి రాము సమస్యను దాటవేస్తూ సమావేశం ముగించారు. దీనిపై అధికార పార్టీ, టిడిపి సభ్యులు కూడా నగర పంచాయతీ అధికారులు పాలకులు తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు.

## జయహెూ బి. సి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తలపెట్టిన జయహెూ బి. సి కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం నెల్లిపాక గ్రామంలో టీడీపీ అధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేయుట కొరకు ఆ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సోమవారం చర్చించడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని గుండాల కాలనీలో ఏప్రిల్ ఐదవ తేదీన జరగబోయే జయహెూ బిసి కార్యక్రమానికి మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామ పంచాయతీల నుంచి బిసి లు అందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీడీపీ నాయకులు పిలుపిచ్చారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషదేవి హాజరు అవుతారన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ...ప్రతి కార్యకర్త, నాయకులు ప్రతి గ్రామం నుంచి బీసీ లను అధిక సంఖ్యలో తరలించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏలూరి వెంకన్న, జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకన్న, పాటి చలపతిరావు, రావి మాధవరావు, మాచినేని రాజేష్, దండమూడి రాంబాబు, బోళ్ళ పుల్లయ్య, చలకోటి రంజిత్, నలజల శ్రీకాంత్, గుత్తా వెంకన్న, రెడ్డి రామకృష్ణ, పడల గోపి, కొత్త పల్లి రమేష్, పెనుబల్లి వెంకన్న బాబు, గుండెల నరేష్ గుప్త, మల్లాడి రామ్, మద్దొజ్ శ్రీధర్, గుంటుపల్లి రామకృష్ణ, బానోత్ శక్రు అశోక్, బండరుపల్లి హరినాథ్, మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న సత్యనారాయణ, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయవరపు సత్యభామ కళావేదిక సౌజన్యంతో పాదచారులకు మజ్జిగ పంపిణీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** హెూప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు రెయిన్ బో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ అలై బాలా త్రిపుర సుందరి అధ్యక్షతన ముఖ్య అతిథులు అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుము శ్రీనివాస్ చేతుల మీదుగా, డాక్టర్ రాయవరపు సత్యభామ కళావేదిక సౌజన్యంతో, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హెూప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రతిరోజు పలుచోట్ల పాదచారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రెయిన్ బో క్లబ్ అధ్యక్షురాలు అలై బాలా త్రిపురసుందరి తెలిపారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుము శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించి వేసవి తాపంతో అల్లాడిపోతున్న పాదచారులకు, ఆటో వారికి, రిక్షా కార్మికులకు, బస్‌లో ప్రయాణించేవారికి చల్లటి మజ్జిగను అందించి సేద తీర్చడం జరిగిందని అన్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొదటిరోజే ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తనను భాగస్వామ్యం చేసినందుకు ఆనందంగా ఉందని, ఈ సంవత్సరమంతా ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోనే రెయిన్ బో క్లబ్ మంచి పేరు తెచ్చుకోవాలని అందుకు అవసరమైన కృషిని అందిస్తానని చెప్పడం జరిగింది. వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో పాదచారులకు అండగా నిలిచేందుకు తమ సంస్థ తరపున చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని లక్ష్మి నాగేంద్ర తెలిపారు. ఎండ తీవ్రతను ఎదిరించి సేవ చేయడానికి వస్తున్న క్లబ్ సభ్యులకు, కార్యక్రమానికి మజ్జిగ అందించిన రాయవరపు సత్యభామకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సుమారు 1000 మందికి పైగా కార్యక్రమంలో పాల్గొని మజ్జిగ స్వీకరించి దాహార్తిని తీర్చుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగా వెంకట శివరామకృష్ణ, అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుము శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కేబినేట్ ట్రెజరర్ అలై సతీష్, హెూప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర, రెయిన్బో క్లబ్ ప్రెసిడెంట్ అలై బాలా త్రిపుర సుందరి, హెూప్ ఫర్ చేంజ్ వైస్ ప్రెసిడెంట్ చిన్న మాతరాజు, అలై మణి, అలై దుర్గా దేవి, వుయ్ ఆల్ ఫర్ యు ఫౌండర్ చంద్రిక, స్వాతి, అలై హేమలత, అలై కుమారి, అలై భవాని, అలై డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిబిదేవంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, చినబ్రహ్మదేవం గ్రామంలో జిల్లా డిపిఓ సౌజన్య భారతి, డిఎల్‌పిఓ ఎం.బాలామణి ఆదేశాల మేరకు ఎంపిడిఓ ఎం.ఉషారాణి సూచనలతో ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్ పర్యవేక్షణలో గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, పంచాయతీ సెక్రటరీ త్సలికి దొరబాబు తెలిపారు. దీనిలో భాగంగా ఆయన తెలుపుతూ వేసవి దృష్ట్యా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, దీనిలో భాగంగానే ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను పంచాయతీ సిబ్బందిచే క్లీనింగ్ చేయించడంతో పాటు, ఎటువంటి అంటువ్యాధులు రాకుండా గ్రామంలో శానిటేషన్ కార్యక్రమం నిరంతరం చేయడం జరుగుతుందని, సెక్రటరీ తెలిపారు. అనంతరం గ్రామంలో పంచాయతీలో గల ఓవర్‌హెడ్ ట్యాంక్ క్లీనింగ్ పనులను దగ్గర ఉండి చేయించారు.

## ఆర్వో అనుమతి లేకుండా ఎటువంటి ప్రచారం నిర్వహించరాదు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు అనుమతి లేకుండా మండలంలో ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని, ఎంసిసి కోడ్ అధికారిణి మరియు ఎంపిడిఓ ఎం.ఉషారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పెద్దాపురం మండలంలోని తాటిపర్తి గ్రామంలో అనుమతి లేకుండా సోమవారం ప్రచారం చేస్తున్నారని సమాచారం రావడంతో హుటాహుటిన తమ ఎంసిసి కోడ్ సిబ్బందితో అక్కడకు వెళ్ళి విచారించగా, అప్పటికే వారు ఆటోలో వెళ్ళిపోయారని పరిశీలనలో తేలిందని, అటువంటి వారిపై ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ జ్యోతుల పద్మరాజు, సీనియర్ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, ఎంసిసి కోడ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నవోదయకు నెల్లిపాక ఎంపీపీ పాఠశాల విద్యార్థి విక్షిత్ అభిరామ్ ఎంపిక



**ఎటపాక, మేజర్ న్యూస్ :** సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత పొంది సీటు దక్కించుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయులు బోధించిన బోధన నవోదయ సీట్ రావడానికి కారణమని ఆ విద్యార్థి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఉందని విద్యార్థులు ఆంగ్లంలో చదివి ప్రవేశ పరీక్షలో ఎటపాక మండల నెల్లిపాక పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంలో ముందంజలో ఉన్నారని పలువురు ప్రశాంసాల వర్షం కురిపించారు. నెల్లిపాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి నక్క, విక్షిత్ అభి రామ్ కు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

సూర్య
తూర్పుగోదావరి
మంగళవారం
2 ఏప్రిల్ 2024


## మాతాశిశు మరణాలపై డిఎంహెచ్‌వో ఆధ్వర్యంలో సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాతాశిశు మరణాలను గణనీయంగా తగ్గించడానికి జిల్లాస్థాయిలో డిఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాతాశిశు మరణాలను తగ్గించడానికి ఉన్న అడ్డంకులు, తీసుకోవాల్సిన కేంద్రీకృతమైన చర్యలపై కూలంకుషంగా చర్చించారు. దీని నిమిత్తం EPMM & INAP (Ending Preventable Maternal Mortality and Indian New born Action Plan) తాలూకా యాక్షన్ ప్లాన్ రాష్ట్ర కార్యాలయానికి పంపించడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిఐవో డా. రత్నకుమార్, డిసిహెచ్ఎస్ డా. స్వప్న, జిజిహెచ్ నుండి డా. వెంకటేశ్వర్లు, డా. విల్సన్, డా. లక్ష్మీకిరణ్, డా. మాధురి, ఎస్‌వో విజయలక్ష్మి, డివైఎస్‌వో గిరి గణేష్, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో నూతనంగా నిర్మించనున్న అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం రాజమండ్రి కి చెందిన దుద్దుపూడి శ్రీధర్, పద్మజ దంపతులు రూ.లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# ఏజెన్సీ గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించండి

### - ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతీ గ్రామంలో ఫీవర్ సర్వే చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక ఐటిడిఏ కార్యాలయం నుంచి సోమవారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఏడియం అండ్ హెచ్ఓ, మలేరియా ఏఎంఓ తో మలేరియా ఫీవర్ సర్వే, మలేరియా స్ప్రేయింగ్ ప్రతీ ఇంట్లో చేయడంపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి మలేరియా ఫీవర్ కేసులు గుర్తించి రక్త నమూనాలు ఆర్‌డి కిట్లు ద్వారా స్వీకరించి, మలేరియా ఫీవర్ ఉన్న వారందరికీ మందులు అందజేయాలన్నారు. అదేవిధంగా మలేరియా స్ప్రేయింగ్ చేయించే విధంగా సంబంధిత వైద్యాధికారులు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ని మలేరియా కిట్లు తీసుకున్నది, ఇప్పటివరకు ఈ సంవత్సరంలో ఎన్ని మలేరియా కేసులు నమోదైనవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలవారీగా ఆయన ఆరా తీశారు. ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది జనాభా ఉన్నది, ఎంతమంది ఎయన్‌యం లు ఉన్నది, అలాగే ఎంతమంది యంపిహెచ్ఓ లు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతీ ఏఎన్ఎం కు మలేరియా కిట్లు అందజేయాలన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా జ్వరాలకు సంబంధించిన రక్త పరీక్షలు రోజు ఎన్ని చేస్తున్నారో ఆయన ఆరా తీశారు. ఏజెన్సీ ప్రాంతంలో మలేరియా జ్వరాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మలేరియా జ్వరాలకు సంబంధించిన వివరాలు సంబంధిత రిజిస్టర్లో నమోదు చేయాలని, అదేవిధంగా వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి ఆయన ఆరా తీశారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో ప్రతీ ఇంటికి మలేరియా స్ప్రేయింగ్ చేయాలని, అదేవిధంగా మలేరియా స్ప్రేయింగ్ సంబంధిత వైద్యాధికారులు పర్యవేక్షించాలన్నారు. ఏజెన్సీలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది ప్రమాదకర గర్భిణీ స్త్రీలు ఉన్నది, అదేవిధంగా బర్త్ వెయిటింగ్ హాల్లో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, అదేవిధంగా ఈ సంవత్సరం ఎన్ని డెలివరీలు నిర్వహించింది ఆయన ఆరా తీశారు.

బర్త్ వెయిటింగ్ హాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు మంచి ఆహారం సరఫరా చేయాలన్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బర్త్ వెయిటింగ్ హాల్లో ఉన్న గర్భిణీ స్త్రీల కొరకు ఏసీ, టీవీలు అవసరం అనుకుంటే ఐటీడీఏ నుండి ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఏజెన్సీలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఏమైనా అవసరం ఉంటే వాటి వివరాలను తెలియపరిస్తే ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం మలేరియా కేసులు ప్రబలకుండా సిబ్బందిని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎడియం అండ్ హెచ్ఓ జి.ప్రకాశం, మలేరియా ఏఎంవో నక్కా వెంకటేశ్వరరావు, ఎంపిహెచ్ఓ పీటర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు వేయండి

### -తహశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** నిర్భయంగా ఓటు వేయండి. ఓటు చాలా విలువైనదని తహసీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్, జీడిగుప్ప, కోటారిగొమ్ము, గ్రామస్థులకు సూచించారు. సోమవారం, గ్రామాల్లో ఓటర్ అవేర్ నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఓటు యొక్క ఆవశ్యకత వివరించారు. ఓటు వేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అది మీకు కల్పించే అద్భుతమైన అవకాశం మని ఆయన చెప్పారు. ఈ అవేర్ నెస్ ప్రోగ్రాంలో సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్య,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## కుండలో నీళ్లు ఆరోగ్యకరం

### -మట్టి కుండ నీళ్లు ఆరోగ్యానికి రక్ష



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఎండాకాలం వచ్చిందంటే బలే గిరాకీ.. మట్టికుండలో నీళ్లు మనిషికి ఆరోగ్యకరం. వృత్తి వ్యాపారంచేస్తూ జీవనం సాగిస్తున్న ఇందారపు శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఎంతవరకు ఆదుకుందిలేదు? నిజమైన వృత్తి వ్యాపారం చేస్తూ ఆదర్శంగా నిలిచారు. ఇందారపు శ్రీనివాసరావు,డిగ్రీ వరకు చదువు కున్నాడు. గణిత శాస్త్రంలో మంచి పట్టుంది. ఎంత చదివినా వృత్తి మమకారాన్నిమాత్రంమారువలేదు. కుండలుచేస్తూ కుండలు అమ్ముతూ ముగ్గరుకుమార్తెలను చదివించడంలోఎక్కడా కాంప్రమైజ్ కాకుండా విద్యాభివృద్ధికి కృషి చేశారు. లాభాలుఆశించి వ్యాపారంచేయడం ఇష్టంలేదని వృత్తి ధర్మాన్ని కాపాడుతూ వ్యాపారం చేస్తున్నానని ప్రభుత్వం ఆదుకోవాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనా కుండలోనీళ్లు త్రాగండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## సచివాలయ సిబ్బందిచే ఇంటింటికి సామాజిక పెన్షన్లు పంపిణీ చేయాలి

### - సర్పంచ్ మెర్ల రాము



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ సిబ్బందిచే ఇంటింటికి సామాజిక పింఛన్లు పంపిణీ చేయాలని గ్రామ సర్పంచ్ మెర్ల రాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తుందని ఇది ఎంత మాత్రమూ సమంజసం కాదని అన్నారు. ప్రతి సచివాలయంలోనూ సగటున 9 మంది సచివాలయం సిబ్బంది ఉన్నందున ఒక్కొక్క సచివాలయం ఉద్యోగికి 50 పెన్షన్లు పంపిణీ కేటాయిస్తే మూడు గంటల్లోనే పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లు పింఛన్లు పంపిణీపై పరిశీలించి వృద్ధులకు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వివేకానంద పాఠశాలలో చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు

### వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సరోజినీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట వివేకానంద హై స్కూల్లో చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండేలాగా తీర్చిదిద్దుతున్నట్లు హైస్కూల్ కరస్పాండెంట్ సరోజిని తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వివేకానంద స్కూల్ విద్యార్థులు ప్రతి ఏటా మంచి మార్కులతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వివేకానంద స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఏప్రియల్ 2 వ తేదీ మంగళవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ బి. ఎ.ఎస్.సరోజిని తెలిపారు. కరస్పాండెంట్ సరోజినీ మాట్లాడుతూ 2009 లో సామర్లకోట లో ప్రారంభమైన తమ పాఠశాల దిన దినాభివృద్ధి చెందుతూ మంచి ఫలితాలు సాధిస్తున్నట్టు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తమ పాఠశాల లో 3 నుండి 9 వ తరగతి చదువు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒలంపియాడ్ మరియు నీట్ కోర్సును అమలుచేయనున్నట్టు సరోజిని తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాకినాడ ఎస్.పి సతీష్ కుమార్,ఎడ్యుకేషన్ ఆర్.జే. డి నాగమణి,పెద్దాపురం డీ.ఎస్.పి.లతా కుమారి,ట్రైనీ డి ఎస్.పి.సాయి ఈశ్వర్య యస్వంత్ లు పాల్గొంటారని తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలని పాఠశాల కరెస్పాండెంట్ సరోజిని తెలిపారు.

## పన్నుల వసూళ్లలో అమలాపురం అగ్ర స్థానం

### - కమిషనర్ మనోహర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పన్నుల వసూళ్లలో అమలాపురం మున్సిపాలిటీ అగ్ర స్థానంలో నిలిచిందని కమిషనర్ మనోహర్ అన్నారు. 85.1శాతం ఇంటి పన్నుల వసూళ్లతో జిల్లాలో అమలాపురం పురపాలక సంఘం ప్రథమ స్థానం దక్కించుకుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో అమలాపురం నిలవడం విశేషం అన్నారు. ప్రభుత్వం వడ్డీ మాఫీ ప్రకటించిన తరువాత గల నెల రోజులలో మున్సిపల్ రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు శ్రమించి ప్రజలలో అవగాహన కల్పించడంతో 85% పట్టణ ప్రజల పన్నులు చెల్లించారన్నారు. రెవెన్యూ అధికారి శివాజీ ఆధ్వర్యంలో ఆర్.ఐలు పల్లి వెంకటేశ్వరరావు, పి.రాహుల్, 15 సచివాలయాలు ఆడ్మిన్ సెక్రటరీలు స్వయంగా పన్నుదారుల ఇళ్ళకు, వ్యాపార సంస్థలకు వెళ్ళి పన్ను రాయితీపై అవగాహన కల్పించిఈ ప్రగతి సాధించారన్నారు. సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## కాకినాడ రూరల్ మండలంలో ప్రజలకు పంచని జగనన్న లేఅవుట్ లు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** నవంబర్ 14తేదీ 2019 సంవత్సరం పి.వెంకటాపురం, సర్పవరం, వాకలపూడి, తూరంగి గ్రామాల పంచాయతీలకు సదరు గ్రామాలలో ఉన్న భూమిని జగనన్న కాలనీలకు ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి భూమి లెవెల్ చేయడానికి ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందని, దీనిని పరిగణలోనికి తీసుకుని సంబంధిత గ్రామపంచాయతీలు గ్రామ సభలు ఏర్పాటు చేసి వర్క్ ఎస్టిమేషన్ వేయించి తద్వారా పనులు చేయించడం జరిగిందని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పితాని వెంకటరాము కొన్ని విషయాలను మీడియాకు తెలియజేస్తూ పి.వెంకటాపురం లేఅవుట్‌కు 7 లక్షల 17 వేలు గాను 6 లక్షల 45 వేలు చెల్లించగా ఇంకా 72 వేలు చెల్లించవలసి ఉన్నది, 36 మంది లబ్ధిదారుల జాబితా తయారుచేసి క్యాన్సిల్ చేయడం జరిగిందని, ఈ లేఅవుట్ నిరుపయోగంగా ఉందన్నారు. వాకలపూడి గ్రామపంచాయతీలో 2 కోట్ల 16 లక్షల 10 వేలు గాను 1 కోటి 95 లక్షలు 42 వేలు చెల్లించగా ఇంకా 20 లక్షల 68 రూపాయలు చెల్లించవలసి ఉన్నదని, ఈ లేఅవుట్ కూడా నిరుపయోగంగా ఉన్నదని రాము తెలిపారు. సర్పవరం గ్రామపంచాయతీలో 12 లక్షల 42 వేల రూపాయలు గాను 9 లక్షల 66 వేలు చెల్లించగా ఇంకా 2 లక్షల 76 వేలు చెల్లించవలసి ఉన్నదని, 45 మంది లబ్ధిదారుల జాబితా తయారుచేసి క్యాన్సిల్ చేయడం జరిగిందని, ఈ లేఅవుట్ కూడా నిరుపయోగంగా ఉన్నదన్నారు. తూరంగి గ్రామపంచాయతీలో 1 కోటి 95 లక్షల 48 వేలకు గాను73 లక్షల 42 చెల్లించగా ఇంకా 1 కోటి 22 లక్షల 6 వేలు చెల్లించవలసి ఉన్నదని, కోట్లాది రూపాయలు చెల్లించి లేఅవుట్ లు పనులు చేసిన నేటి వరకు కూడా పట్టాలు ఇవ్వకపోవడం రెవెన్యూ అసమర్థత కొట్టొచ్చినట్లు కనబడుతుందన్నారు. మరి ఈ లేఅవుట్ ఎవరికోసం ప్రజాధనంతో భూమిని చదును చేసి, ప్రజాధనం దుర్వినియోగం చేసిన అధికారులపై నేటి వరకు కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి కారణమన్నారు. గ్రామాలలో ఓట్ల కోసం తిరిగే నాయకులను వీటి గురించి ప్రశ్నించడంతో ఏం సమాధానం చెప్పాలో తెలియని పరిస్థితిలో నాయకులు తిరుగుతున్నారని పితాని వెంకట రాము విమర్శించారు.

## సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది



- -రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే నేపద్యంలో ముందస్తు
- -వేసవి కాలంలో ఎటువంటి త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు
- -ఉపాధి హామీ పనులు సమయంలో పని గంటలలో మార్పులు
- -కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ, వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు, ఉపాధి హామీ, త్రాగునీరు సరఫరా ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేయడానికి ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ తెలిపారు. అందులో భాగంగా సమన్వయ శాఖల అధికారులు సచివాలయాలు ద్వారా పంపిణీ చేయడానికి కార్యచరణ రూపొందించడానికి సంసిద్ధంగా ఉండాలని స్పష్టం చేశామన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తు చర్యలు, సమన్వయం చేసుకోవడం పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందనీ రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ హెచ్చరికలు జారీ నేపథ్యంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో తగిన ముందస్తు జాగ్రత్తలు, తగిన రీతిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందనీ తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డీ ఏ పిడి ఎన్ వివిఎస్ మూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ - డి. బాలశంకర్ రావు, డ్వామా పీడీ ఏ. ముఖలింగం , ఆఆర్ ఎమ్ సి ఎస్ ఈ జి. సాంబశివ రావు, ఏస్ ఈ ఏపిఈ పి డి సి ఎల్ టి వి ఎస్ ఎన్ మూర్తి, జిల్లా పశు సంవర్ధక అధికారి డా శ్రీనివాస్ రావు, డి ఎమ్ హెచ్ వో డా కె. వేంకటేశ్వర రావు, డి పి వో డి. రాంబాబు , సహాయ కార్మిక కమీషనర్ బి ఎస్ ఎమ్ వలీ , ఇతర అధికారులు ఏస్. మాధవ రావు, డా ఎన్. వసుంధర, బి. సుజాత, కె. వాసు దేవరావు, ఆర్ ఎమ్ సీ ఈ ఈ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం సత్యదేవుని కొత్త ఆలయానికి పుష్కరకాలం పూర్తి





### - అప్పటినుంచి పెరిగిన భక్తుల రద్దీ

### - 13వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించిన దేవస్థాన అధికారులు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో 2011వ సంవత్సరంలో గర్భాలయం శిథిలావస్థకు చేరడంతో అప్పటి ఈవో కే.రామచంద్ర మోహన్ నూతన గర్భాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయ నిర్మాణానికి అప్పట్లో ఎన్నో అడ్డంకులు ఏర్పడ్డాయి. అప్పట్లో దేవస్థానంలో చక్రం తిప్పిన ఒక పురోహితుడు గుడి నిర్మాణానికి అడ్డుపడి చతికిలపడడం విధితమే.. కొంతమంది న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ఫలితం లేకపోయింది.. అవన్నీ పక్కనపెట్టి ఈవో రామచంద్ర మోహన్ పని పూర్తి చేయించడం జరిగింది. 2013 మార్చి 14న కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతితో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పటి చైర్మన్ రామ్ కుమార్ పాల్గొనడం జరిగింది. అప్పటినుంచి విపరీతంగా భక్తుల రద్దీ పెరిగిందని ఇక్కడ పనిచేస్తున్న దేవస్థానం సిబ్బంది తెలిపారు. అప్పటి ఈవో ఇప్పుడు వార్షికోత్సవంనాడు కూడా ఉండడం గర్వించదగ్గ విషయం. సోమవారం నాడు పుష్కరకాలం పూర్తి అయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపారు. తెల్లవారుజామున అర్చకులు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బూర్లు, పులిహార, గోధుమ నూక ప్రసాదాన్ని నివేదించి రామాలయం ఎదురుగా ఉన్న సర్కులర్ మండపంలో భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం అంతా సర్వాంగ సుందరంగా అలంకరించారు. అప్పట్లో గుడి నిర్మాణం జరుగుతున్నప్పుడు సేవలందించిన ఐదుగురు పండితులకు వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నాడు ఘనంగా సన్మానించారు. విశ్రాంత వేద పండితులు ముష్టి కామశాస్త్రి, మరో వేద పండితులు కపిల్వాయి రామశాస్త్రి, విశ్రాంత ప్రధాన అర్చకులు నాగబట్ల సత్యనారాయణ, ఓరుగంటి ఫణి శర్మ, కొండవీటి సత్యనారాయణ తదితరులను సన్మానించారు. దేవస్థానం గుడి నిర్మించిన ఈవో కె.రామచంద్ర మోహన్ ను దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో దామెర్ల కృష్ణారావు, పిఆర్ఓ విభాగం గణపతి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జిత్ మోహన్ మిత్ర 82వ జన్మదిన వేడుక



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిత్ మోహన్ మిత్ర ప్రతియేటా ఇలాగే పుట్టినరోజు వేడుకలు చేసుకుంటూ, నిండునూరేళ్లు ఆనందంగా జీవించాలని పలువురు ఆకాంక్షించారు. గోకవరం బస్టాండ్ జిత్ మోహన్ మిత్ర కళావేదికలో శ్రీపాద జిత్ మోహన్ మిత్ర 82వ జన్మదిన వేడుక ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. నూజిళ్ల సూరిబాబు వ్యాఖ్యతగా వ్యవహరించారు. ముద్రగడ ఏసుబాబు జ్యోతిప్రజ్వలన చేశారు. దొండపాటి సత్యంబాబు అధ్యక్షత వహించారు. సినీ దర్శకులు ఎంవి రఘు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు అతిధిగా పాల్గొంటూ, ఎంత డబ్బు ఉందన్న దానికంటే ఎంతమంది ఆప్తులు,సన్నిహితులు ఉన్నారన్నదే ముఖ్యమని జిత్ మోహన్ మిత్ర ఆప్తులను సంపాదించుకున్న ధన్యుడని అన్నారు. జిత్ ఆదర్యాన గోదావరి గట్టున ఎస్పీ బాలు విగ్రహం త్వరలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. రవీంద్రనాథ్, గుమ్మడి సమర్పణరావు, నిమ్మలపూడి గోవింద్, పివిఎస్ కృష్ణారావు, వి జగపతి, బి సీతారామారావు, దారా సూర్యనారాయణ, తదితరులు మాట్లాడారు. అనంతరం జిత్ మోహన్ మిత్రను ఘనంగా సత్కరించారు. బుద్ధాల వెంకట రామారావు,షేక్ ఖాసిం,పైలు శ్రీనివాసరావు,పిటి వెంకన్న, గుంటూరు వెంకటేశ్వరరావు, గిరజాల సోమరాజు నాయుడు, అడబాల మరిడయ్య , ఎ ఎస్. ఆనంద్, సుక్కురెడ్డి శ్రీనివాసరావు, బషీర్, శంకర్, పులప రామకృష్ణ, వంక బాలకృష్ణ,శేషగిరిరావు, పిచ్చుక మహేష్, డి ఎస్ ఎస్ శ్రీనివాసరావు, ఉప్పులూరి చిన్నారావు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని

## పూలమాలలతో సత్కరించారు.

## నకిలీ ఇళ్ల పట్టాలపై చర్యలు తీసుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ గ్రామీణంలో నకిలీ ఇళ్ళ పట్టాలు చెలమణిలో ఉన్నాయని వాటిపై అధికారులు దృష్టి పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ డిమాండ్ చేశారు. రూరల్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నకిలీ ఇళ్ళ పట్టాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కన్నబాబు నకిలీ ఇళ్ళ పట్టాలు ఇచ్చి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలుకొన్ని వేల డూప్లికేట్ పట్టాలు పంపిణీ చేస్తున్నారన్నారు. స్వామినగర్ గ్రామంలో ఎటువంటి పట్టాలు పంపిణీ చేయలేదని ఆర్టీఐ ద్వారా రూరల్ ఎమ్మార్వో కార్యాలయంలో తెలిపారన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని వారి దగ్గర ఉన్న పట్టాలను ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి పరిశీలించుకోవాలన్నారు. జర్నలిస్టుగా పని చేసి ఎమ్మెల్యే అయిన వైసీపీ నాయకుడు ఇంతలా దిగజారిపోవడం దారుణమన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సుమారు ఆరు వేల డబుల్ ఎంట్రీస్, మరణించిన వారి ఓట్లను తొలగించకపోవడం ఇదంతా అధికారాన్ని దుర్వినియోగమేనన్నారు. ఈ సమావేశంలో ఎల్లుటి లక్ష్మి నారాయణ, పాలిక రమణ, భోగిరెడ్డి కొండబాబు, అద్దంకి వీరబాబు, గవర శ్రీరాములు, దొడ్డిపట్ల అప్పారావు, తాటిమళ్ళ